జాతీయ స్థాయి వర్క్‌షాప్ లో పాల్గొన్న జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహణ

కేంద్ర మంత్రిని కలసిన జెడ్పీ ఛైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం: మండల, జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ (జనవరి 5,6 తేదీల్లో) గురు, శుక్రవారాల్లో నిర్వహస్తున్న జాతీయ స్థాయి కార్యశాలకు జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఈ రెండు రోజుల వర్క్‌షాప్ జరుగు తోంది. మండలాలు, జిల్లాల అభివృద్ధికి ప్రాజెక్టు ఆధారిత అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన (Project Driven Block Development Plan and District Panchayat Development Plan) అనే అంశంపై రెండు రోజులపాటు వివిధ రంగాల నిపుణులు పాల్గొని పలు అంశాలపై చర్చిస్తారు. మన రాష్ట్రం తరపున జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సహా పలువురు జిల్లాపరిషత్ ఛైర్మన్‌లు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయమంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్, కార్యదర్శి సునీల్ కుమా ర్, సంయుక్త కార్యదర్శి అలోక్ ప్రేమ్‌నాగర్ తదితరులు ప్రారం భోపన్యాసం చేశారు. పంచాయతీరాజ్ రంగంలోని పలువురు నిపు ణులు, పలువురు కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యశాలలో ప్రసంగించనున్నారు. జిల్లా, మండల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన సంస్థలు తమ అనుభవాలను తెలుపుతూ కార్యశాలలో ప్రసంగించ నున్నారు. ఈ వర్క్‌షాప్‌లో జెడ్పీఇన్‌చార్జి సి.ఇ.ఓ. కె.రాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. మండల, జిల్లాపరిషత్ ల అభివృద్ధికి నిధుల విడుదల తదితర అంశాలపై జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్‌ను కలసి చర్చించారు.

151వ రోజు గడప గడపలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: అందిన సంక్షేమంపై ఆరా..గ్రామాల్లో సమస్యల గుర్తింపు.. తదుపరి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం.. పరిష్కరించడం ఈ నాలుగు అంశాలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోని కీలక అంశాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అలమండ-2 గ్రామ సచివాలయం పరిధిలో కుద్దిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే 151వరోజు గడప గడపను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయవ్యవస్థ దానికి అనుసంధానంగా వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చాయని అన్నారు. ఈ ప్రభుత్వం పదికాలాల పాటు సుపరిపాలనతో సాగడం ఖాయం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవి కుమార్, అలమండ సూరిబాబు రాజు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, స్థానిక సర్పంచ్ కోట పాపమ్మ,వైస్ సర్పంచ్ లగుడు దేముడు, సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, రాష్ట్ర డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు సామరస్యంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: మెడికల్ కాంట్రాక్టు శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఘోషాసుపత్రి వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం దసల వారి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు జీతాలు తక్షణమే చెల్లించడంతోపాటు జీఓ ప్రకారం 16000 వేలు వేతనాలు ఇవ్వాలని, పి.ఎఫ్ చెల్లింపుల్లో జరుగుతున్న అవకతవకలు తక్షణమే సరి చేసి, ఈఎస్ఐ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు వారాంతపు శెలవులు, 8 జాతీయ మరియు పండుగ శెలవులు, 15 సంపాదిత శెలవులు మంజూరు చేసి, వర్కర్స్ సంఖ్యని పెంచి ప్రస్తుతం ఉన్న వర్కర్స్ పై పనిభారం తగ్గించాలని, వర్కర్స్ పై వేధింపులు, బ్లాక్మెయిళ్ళు లేకుండా ప్రతి నెలా 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి అప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే శంబంగి నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర -బాడంగి/తెర్లాం : బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండి 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరీ,జడ్పిటిసి పెద్దింటి రామారావు, వైస్ ఎంపీపీ బొమ్మి నాయని రమేష్ ఎంపీడీవో అక్కరావు, తెంటు మధు,మరిపి శంకర రావు, మండలంలో గల వివిధ గ్రామ ఎంపీటీసీలు సర్పంచు లు వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర -దత్తిరాజేరు: ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యచే 214 మంది లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాం కాబట్టే గడపగడపకు కార్యక్రమంలో మీ ఇంటికి రాగలుగుతున్నామన్నారు. ప్రతి గ్రామానికి తారు రోడ్లు మంచినీటి సౌకర్యం. కల్పించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ లు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు ధన్నాన త్రినాధరావు, తహసిల్దార్ రమేష్, స్థానిక వైసీపీ నాయకులు మజ్జి అప్పలనాయుడు, పలు శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, బొబ్బిలి కార్యాలయంలో నియోజక వర్గం లో ప్రజలకు మాదక ద్రవ్యాల నివారణ-అవగాహన కై ఉద్దేశించి న మాదక ద్రవ్యాల వ్యతిరేక గోడ పత్రికలను స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేటి యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తద్వారా కుటుంబానికి సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల నివారణ చర్యలలో భాగంగా నిరంతరం ముఖ్యం గా యువత కు అవగాహన, చైతన్యం కల్పించాలనే బొబ్బిలిలో అన్ని విద్యాసంస్థలలో గోడపత్రికలను విడుదల చేసి మాదక ద్రవ్యాల వినియోగం పై జరుగుతున్న నష్టాల పైన యువతకు అవగాహన కల్పిస్తున్నా మని అన్నారు. ఈ అవగాహన సదస్సులకు యువత నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. అలాగే విద్యార్థుల కు మాదక ద్రవ్యాల గురుంచి వ్యాస రచన, వకృత్వ పోటీలను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో బొబ్బిలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. సమాజపరమైన బృహత్ కార్యక్రమం లో ఆయా విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలని కోరారు.

టిడిపిలోకి వైసీపీ నాయకుల చేరిక

విశాలాంధ్ర-చీపురుపల్లి/గరివిడి: వైసిపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కిమిడి నాగార్జున అన్నారు. గురువారం చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో గరివిడి మండలం కొండదాడి పంచాయతీ చినవెంకతపురం గ్రామానికి చెందిన ప్రజలు నాగార్జున సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంలో వైసీపీ నాయకులు విఫలమయ్యారని అన్నారు. ఇక రాష్ట్రంలో జగన్ పని అయిపోయిందని అందుకే చీకటి జీవో తీసుకోచ్చారని ఆన్నారు.అలాగే ఆయన సొంత నియోజకవర్గ ప్రజలతో ఆయన కలవకూడదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు కూడా పద్ధతి ప్రకారం వ్యవహరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా మాట్లాడే హక్కు ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కిమిడి అన్నారు.అనంతరం టిడిపిలో చేరిన వారు బాగు రామప్పుడు, పాని ఈశ్వరరావు,గునుపూరు అచ్చోడు,గునుపూరు యారయ్య,శిర కృష్ణ,శిర గంగులు, శిర సూర్యనారాయణ,రేగాన చిన్న లచ్చు,గునుపూరు తవుడు తదితరులు చేరారు. కార్యక్రమంలో పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, పి.సాయిరాజు, మహంతి రమణమూర్తి, జంపాన శ్రీనివాసరాజు, సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆవరణలో మొక్కల ఏర్పాటు

విశాలాంధ్ర-గరివిడి : పట్టణంలో ఈఎస్ఐ హాస్పటల్ లో గురువారం మొక్కలు నాటడం, దానికి రక్షక వలయాలు వెయ్యటం జరిగింది. ఇండిసిల్ కంపెనీ, గర్భం వారు సి ఎస్ ఆర్ యాక్టివిటీ కింద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యమానికి ఈఎస్ఐ హాస్పటల్ డాక్టర్ మురళి కృష్ణా తన సిబ్బందితో పాల్గొన్నారు. అలాగే ఇండసిల్, గర్భం యూనిట్ హెడ్ వాకడ గోపి, స్టోర్స్ మేనేజర్ ఉప్పు శ్రీను, హెచ్ఆర్ పక్కి శ్రీను, లండా ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు. వాకడా గోపి మాట్లాడుతూ త్వరలో మరిన్ని మొక్కలు, ఫెన్సింగ్ హాస్పిటల్ అవరణలో ఏర్పాటు చేయబోతున్నామని తెలియచేశారు.

మనసున్న మహా నాయకుడు ముఖ్యమంత్రి జగనన్న

నూతన పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నేను ఉన్నాను.. నేను విన్నాను అని ఇచ్చిన హామీని తీరుస్తున్న మనసున్న మహా నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండల కేంద్రంలో సీఎం జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పెన్షన్లను ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, పార్టీ పరిశీలకులు తైనాల విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్.కోట మండల పరిధిలోని 324 మందికి నూతన పెన్షన్లను లబ్ధిదారులకు సీఎం జగనన్న మంజూరుచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆనాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కిరికిరి కమిటీలు అవినీతితో పథకాలను పంచుకుతిన్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం 64 లక్షల మందికి నేడు పెన్షన్లను పంపిణీ చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులకు అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరుచేసి సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ గొప్ప భరోసా ఇచ్చారని, కుటుంబ సభ్యుల్లో మీ అందరి పట్ల గౌరవం పెంచారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, సర్పంచులు కె.వెంకటరావు, జుత్తాడ సూర్యారావు, ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్, మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటియుసి డిమాండ్



విశాలాంధ్ర-కొత్తవలస: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేగల అప్పల రాజు డిమాండ్ చేసారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ప్రసాద్ రావుకు వినతిపత్రం అంద జేశారు. వ్యవసాయ రంగం తరువాత ఉపాధి చూపిస్తున్న రంగం, భవన నిర్మాణ రంగమని, అటువంటి రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందేవని, వైసిపి ప్రభుత్వం ఆ నిధులు వాడుకొని కార్మికుల పొట్ట కొట్టారని, అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. బోర్డు నుంచి తీసుకున్న1600 కోట్లు జమ చేయాలని, రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 32వేల క్లైమలకు నిధులు మంజూరు చేయాలని, జిఒ 1ని పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పి. రాంబాబు, ఎమ్. శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

యువశక్తి' సభలో గళం విప్పడానికి పేర్లు నమోదు చేసుకోండి

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఈ నెల 12న రణస్థలంలో జరిగే యువశక్తి సభకు పేర్ల నమోదు చేసుకోవాలని జనసేన నాయకులు గురాన అయ్యలు పిలుపునిచ్చారు...దీని కోసం ప్రత్యేక ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ కేటాయించినట్టు తెలిపారు.. ఫోన్ నంబరు 080 69932222, vrwithjspk@ janasenaparty.org సంప్ర దించి పేర్ల నమోదుకు అవకాశం ఉందన్నారు. గురువారం స్థానిక జి.ఎస్.ఆర్ కాంప్లెక్స్‌లో గురాన అయ్యలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ నెల 12న శ్రీకాకుళంలో నిర్వహించే బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ యువశక్తి సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో యువత తమ గొంతుకను వినిపించవచ్చునన్నారు. దీనిలో పాల్గొనేందుకు జనవరి 5వ తేదీ నుంచి 8వ తేదీలోపు యువల తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జనసేన బలమేంటో 12న తెలుస్తుం దన్నారు. ప్రతిపక్షపార్టీల గొంతు వినిపించకూడదు, ఆ పార్టీలు కార్యక్రమాలు నిర్వహించకూడదు అనే ఉద్దేశంతోనే జీవో 1 తీసుకొచ్చారని విమర్శించారు. ఇటువంటి జీవో గతంలో ఉండి ఉంటే జగన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేయగలిగేవారా అని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు, కాటం అశ్విని, టి.రామకృష్ణ (బాలు), రవితేజ, వజ్రపు నవీన్ కుమార్ , పిడుగు సతీష్, పవన్ కుమార్, సాయి, మణి, రవీంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

చీకటి జీవోను తక్షణం రద్దు చేయాలి : టీడీపీ



విశాలాంధ్ర -రామభద్రపురం: ప్రజల్లో చంద్రబాబు నాయుడుకు రోజు రోజుకి ఆదరణ పెరుగుతుండడం చూసి ఓర్వలేక వైకాపా చంద్రబాబు నాయుడు ను అడ్డుకోవడానికి చీకటి జీవోను రాత్రికి రాత్రి ప్రవేశ పెట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో టీడీపీఈ పార్టీగెలుపును ఎవరు ఆపలేరన్నారు. కందు కూరు, ఉయ్యూరు ఘటనకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణానికి కారణం వైకాపా ప్రభుత్వం చేసిన కుట్రలేఅని అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే ఆ చీకటి జీవోను వైకాపా ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, అధికార ప్రతినిధి బెవర చిన్నారావు, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఎంపీటీసీ వసంతల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

రాఘవ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజ్



విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: వైసీపి నాయకులు, విస్డం అకాడమీ డైరెక్టర్, జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి రాఘవకుమార్ కుటుంబాన్ని గురువారం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిషత్ రాజ్ పరామర్శించారు. ఇటీవల రాఘవ కుమార్ సోదరుడు కృష్ణప్రసాద్ మృతి చెందడంతో ఇంటికి వెళ్లి కృష్ణప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. కృష్ణప్రసాద్ ఆత్మకు శాంతి ప్రసాదిం చాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర -బెలగాం: మోటార్ సైకిల్, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురకు గాయాలైన సంఘటన గురువారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి.. కొమరాడ మండలం రాజ్యలక్ష్మిపురం గ్రామానికి చెందిన తుపూరు వెంకటేశ్వరరావు తన గ్రామం నుంచి బైక్‌పై పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఎఎన్ఎంగా పనిచేస్తున్న తన భార్య బాలా కుమారిని ఆసుపత్రి వద్ద దించి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో విక్రాంపురం గ్రామం వద్ద తెలిసిన వారు కొండగొర్రి చిన్న, అతని భార్య గంగ, కుమారుడుని తన వెనక కూర్చోబెట్టుకొని వస్తుండగా దంగభద్ర గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అందరూ రోడ్డుపై తుళ్ళిపడిపోవడంతో వెంకటేశ్వరరావు, చిన్న, గంగలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

మక్కువ పోలీస్‌స్టేషన్ ను డీఎస్పీ తనిఖీ



విశాలాంధ్ర-పార్వతీపురం: మావోయిస్టు ప్రభావిత ఐదు జిల్లాల్లో పార్వతీపురం మన్యం జిల్లా కూడా ఉందని పార్వతీపురం డిఎస్పి సుభాష్ తెలిపారు. మక్కువ పోలీస్‌స్టేషన్ విజిట్‌చేసి రికార్డులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఆర్పిఎఫ్ బెటాలియన్ తో సమావేశం అయ్యారు. మావోయిస్టులు కదలికపై198 సీఆర్పీఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం శంబర పోలమాంబను దర్శించుకుని జాతర వనంగుడి చదర గుడి క్యూలైన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. 28 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని డిఎస్పి సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో సిఐ ధనుంజయ రావు ఎస్సై పైడిరాజు సిఆర్పిఎఫ్ కమాండెంట్ పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి



విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామీణ ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సచివాలయ ఉద్యో గుల హాజరును జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, తరచూ తనిఖీలు చేపట్టాలని, సచివాలయాలు పూర్తి స్థాయి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వై.ఎస్.ఆర్. చేయూత పథకం అమలు ద్వారా గ్రామా లలో ఆర్థికాభివృద్ధి జరిగేలా కృషిచేయాలన్నారు. కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా నివేదికలను తెలియజేస్తూ రెవిన్యూ రికా ర్డుల పరిశీలన జరుగుతుందని, వారం రోజుల లో దానిని పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టరు అధికారులతో సమీక్షిస్తూ ఖరీఫ్ పంటకు 82శాతం ఇ-పంట నమోదు జరిగిందని, అదేవిధంగా పి.ఎం.కిసాన్ పథకానికి కూడా రైతు లందరిచేత ఇ-కెవైసీ చేయించాలని, లేకపోతే రైతు భరోసా పంపిణీలో ఇబ్బందులు వస్తాయన్నారు. కార్యక్ర మంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధ జీవోను ఖండించాలి



విశాలాంధ్ర -బెలగాం: రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు, నిరసనలు నియంత్రిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించాలని కోరుతూ గురువారం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ నిర్బంధాన్ని ర్యాలీ నిషేధించే జీవోని వ్యతిరేకిస్తూ పార్వతీపురం సుందరయ్య భవనంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు గోడపత్రికను విడుదల చేసి ప్రజలంతా ప్రభుత్వ నిర్బంధ జీవోను ఖండించాలని కోరారు. ప్రభుత్వం జీవో ఉప సంహరించనిచో రౌండ్ టేబుల్ సభలు, సమావేశాలు, నిరసన ర్యాలీలు దశల వారీ ఆందోళన పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు కూరంగి మన్మధరావు, రెడ్డి వేణు, ఎపి రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎం.భాస్కరరావు, సిపిఎంఎల్ లిబరేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 1కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ నేతల అరెస్టు

విశాలాంధ్ర-పార్వతీపురం/గరుగుబిల్లి: ప్రభుత్వం జారీ చేసిన జీఓ1ను నిరసిస్తూ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన అడ్డుకోవడం తదితర అంశాలపై టిడిపి పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరిన టీడీపీ నాయకులను పార్వతీపురం పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి.జగదీష్, నియోజకవర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని టీడీపీ నేతలు కలెక్టరేట్ వద్ద నిరసనకు బయలుదేరిన కొద్ది క్షణాల్లోనే పార్వతీపురం పట్టణ సీఐ, ఎస్ఐ లు వారిద్దరుతోపాటు 25మంది నాయకులను అదుపులోకి తీసుకుని చినమేరంగి సర్కిల్ పరిధిలోని గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన నాయకులను ఉదయం నుంచి సాయంత్రంవరకు పోలీస్ స్టేషన్ ఆవరణ లోనే ఉంచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీశ్, నియోజక వర్గం ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు విలేకరులతో మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో చట్టాలను జగన్ రెడ్డి అమలుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపిపై రోజు రోజుకు పెరుగుతున్న అభిమానంచూసి చంద్ర బాబు నాయుడు సభలు అడ్డుకోవడానికి జీఓ 1జారీ చేశారని, దీన్ని రద్దుచేసే వరకు టీడీపి పోరాటం చేస్తుందని తెలిపారు.అరెస్టు చేసిన వారిలో టీడీపీ నేతలు గర్భాపు ఉదయభాను, వెంకట నాయుడు,రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతి రావు,వేణు, భాస్కర రావు,జాగాన, శంకరరావు,సింహాచలం తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా మన్యం జిల్లాలోని సాలూరులో జాతీయ రహదారిపై జిల్లా పార్టీ అధ్యక్షురాలు సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే భంజదేవ్ ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిలబడి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పరామర్శకు వెళ్తూ....పరలోకానికి...



లలిత(ఫైల్‌ఫోటో)

విశాలాంధ్ర-కురుపాం: బంధువులు అనారోగ్యంతో బాధపడుతున్నారని పరామర్శించేందుకు వెళ్తూ మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదానికిగురై ఓ మహిళ పరలోకానికి వెళ్లి తీవ్ర విషాధం మిగిల్చింది. గురువారం జరిగిన గిరి శిఖరంలో జరిగిన సంఘటన వివరాలివి.. మండలం లోని వలసబల్లేరుకు చెందిన పాలక లలిత(35) తమబంధువులకు అనారోగ్యంతో కొత్తూరు ఆసుపత్రిలో చేర్పించారని తెలిసి పరామ ర్శించేందుకు మరిదితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నీలకంఠ పురం పంచాయతీ పాక్కిరి సమీపంలో చీర కొంగు బండి చక్రం లోకి వెళ్ళడంతో కింద పడి తలకు గాయమైంది. ఆమెను గుమ్మ లక్ష్మీపురం సామాజిక ఆరోగ్యకేంద్రంనకు తరలించే ప్రయత్నం లో మృతి చెందింది. ఈమె భర్త ఇటీవల మృతి చెందారు. వీరికి ముగ్గురు మగపిల్లలు తల్లితండ్రులు ఇద్దరు మరణిం చటంతో పిల్లలు అనాధలుగా మిగిలి పోయారు.ఈ సంఘటన వలసబల్లేరు పంచాయతీ లో తీవ్ర విశాదం మిగిల్చింది.నీలకంఠ పురం పోలీసులు కేసు నమోదు చేశారు. గుమ్మలక్షీపురం సామాజిక ఆరోగ్య కేంద్రం లో పోస్ట్ మార్టం నిర్వహించారు.

బడ్జెట్ యూసీ లు సమర్పించండి

జెడ్పీ సీఈవో వెంకట్రామన్



విశాలాంధ్ర -సీతంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం జడ్పీ సీఈఓ. ఆర్ వెంకట్రామన్ సందర్శించిన సందర్భంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 14 మరియు 15 ఫైనాన్స్ బడ్జెట్ యూసీ లను సకాలంలో సమర్పించాలని ఎంపీడీవో గీతాంజలి కి సూచించారు. వేసవి లో తాగునీరు సమస్య పరిష్కరించుటకు గ్రామపంచాయతీలో అవసరమైనటువంటి బోర్‌వెల్స్ మెటీరియల్ ఇండెంట్ పెట్టుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీ నుండి ఫేషియల్ యాప్ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిబ్బందికి తప్పనిసరి నేపథ్యంలో ఫేషియల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు 36 సచివాలయాలకు ఏపీ ఫైబర్ నెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎల్ఓ గోపాలకృష్ణ, ఈఓపిఆర్ కే సత్యం పాల్గొన్నారు.

జీఓ 1కాపీలు దహనం : టీడీపీ



విశాలాంధ్ర- పాలకొండ: ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్షాలు గొంతు నొక్కడమే ధ్యేయంగా పరిపాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని పాలకొండ టీడీపీ నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఏపీలో ప్రతిపక్షాలు ఎక్కడా తిరగకుండా, ఎటువంటి రోడ్‌షోలు, సభలు నిర్వహించకుండా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో కాపీలను స్థానిక ఎలాం జంక్షన్‌లో కాపీలను దహనం చేశారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అడ్డుకోవడం సరి కాదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హై రిస్క్ గర్భిణీల వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర-బెలగాం: హైరిస్క్ గర్భిణీల వివరాలను నమో దు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సమావేశ భవనం లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యం లో ఆశానోడల్ అధికారులకు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పి.హెచ్.సి హెల్త్ ప్రోగ్రామ్ ల ప్రగతి నివేదికల వారీగా సమీక్షించి పురోగతి దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీల ఆరోగ్య తనిఖీలు వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, ప్రసవ సమయానికి వారం రోజుల ముందుగానే సంబంధిత రిఫరల్ కేంద్రంలో చేరే విధంగా చూడాలన్నారు.

అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం మండలంలోని, డీకే పట్నం సచివాలయం కొత్త లిడికివలస గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు గడప గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంలో పాటు పెద్ద సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. అందరికీ మేలు చేస్తున్న సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపిం చుకోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో దీవించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, గురురాజు, వాటిక సుందర్రావు, సత్యనారాయణ ,సూరయ్య, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాధారణ చార్జీలతో అదనపు బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలోని పార్వతీపురం పాలకొండ సాలూరు ఆర్టీసీ డిపోల పరిధిలో ఈనెల 10వ తేదీ నుంచి సాధారణ చార్జీలతో 13 అదనపు బస్సు సర్వీసులను నడపటం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఈ ఎస్ కె దుర్గ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి పార్వతీపురం సాలూరు పాలకొండ ప్రాంతాలకు ప్రతి డిపో నుంచి పది బస్సులు చెప్పున్న 30 బస్సుసర్వీసులను నడపడంజరుగుతుందన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం పదో తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ సర్వీస్ లను ప్రతిరోజు రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజాము నాలుగు గంటల వరకు నడపడం జరుగుతుందని సంక్రాంతి అయిన తర్వాత కూడా ప్రయాణికుల రద్దీ దృశ్య అవసరరీత్యా అదరపు సర్వీసులను నడపడం జరుగుతుందన్నారు.ఈ అదనపు సర్వీసులలో ఎటువంటి అధిక చార్జీలు వసూళ్లు చేయబడవని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఆర్టీసీలో ప్రయాణం చేసి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి హెచ్‌సి వైద్యులు డాక్టర్ శిరీష, ఉషారాణిల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. దీంతోపాటు మాస్కులు కూడా ధరించి కరోనా నుండి దూరంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ బొబ్బిలి రేణుక ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు తెర్లి రవికుమార్ ,దాసరి రామకృష్ణ , అధ్యాపకులు ఆర్ వి . ప్రసాదరావు, అల్లాడు రామారావు, నవీన్, శ్రీధర్, వినోద్, కిషోర్, గంగరాజు , అచ్చం నాయుడు,వసంత్ కుమార్, అమ్మాజీ, అరుణ్ కుమారి ,మయూరి ,ఇందిర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన యువశక్తి గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-కొత్తవలస: ఈ నెల 12న రణస్థలంలో జరిగే యువశక్తి సభకు పేర్ల నమోదు చేసుకోవాలని జనసేన నాయకులు జనసేన యువ శక్తి గోడ పత్రికను జంక్షన్లో గల అంబే ద్కర్ విగ్రహం వద్ద విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ, మండల జనసేన అధ్యక్షుడు నక్కరాజు సతీష్, మల్లువలస శ్రీను, మల్ల రాజు, ఎల్. కోట మండల నాయకులు ఫిరోజ్, గోకాడ సూర్య, గాలి అప్పారావు, రుద్ర నాయుడు, జన సైనికులు పాల్గొన్నారు.

ఎండిఎం నిర్వాహకులపై చర్యలు తప్పవు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్రంలో పాఠశాలల్లో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకంలో ఏమైనా అవకతవకలకు పాల్పడితే నిర్వాహకులపై కట్టిన చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. విజయనగరం పట్టణంలో గల అరకాల గెడ్డ వీధి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ పాటశాలను జిల్లా బాలల సంక్షేమ సమితి వారితో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో బాలల అందరికీ విద్య, ఆరోగ్యం విషయాల్లో లోటు లేకుండా ఉండాలనే దృఢ సంకల్పంతో వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థులకు సమతుల్య పౌష్ఠిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు.తల్లి దండ్రులు పిల్లలకు మధ్యన్న భోజన సమయాలలో ఇంటి దగ్గర నుండి భోజనం తీసుకొని నివారించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జీ.హీమ భిందు మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలుకు తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయ, సిబ్బంది విలువలు తో కలిగిన విద్యను అందించాలని తెలిపారు.క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించాలని, చదువు విషయంలో విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని రావద్దని తెలిపారు. విద్యార్థులను శారీరకంగా దండించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు సుధారాణి పట్నాయక్, భవాని,స్థానిక కార్పొరేటర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సదరం బుకింగ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు శుక్రవారం నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభం కానున్నాయి. జనవరి ఫిబ్రవరి మార్చి నెలలకు సంబంధించి స్లాట్లు అందుబాటులో ఉంచారు.సంబంధిత అభ్యర్థులు సమీప గ్రామ, వార్డు సచివాలయాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ మానసిక కంటి చెవి లకు సంబంధించిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి శాశ్వత ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు.

చినబోగిలిలో కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినబోగిలి గ్రామంలో కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నివీదుల్లో కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. తీసిన పూడికను పారిశుధ్య నిల్వలలను ట్రాక్టర్లు ద్వారా దూర ప్రాంతాలకు తీసుకొని వెళ్తున్నట్లు సర్పంచ్ కురమాన రాధ శ్రీనివాసరావు, సెక్రెటరీ మనోహర్ చెప్పారు.

మొక్కలను పరిరక్షించే బాధ్యత అందరిదీ...

కమిషనర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మొక్కలనుపరిరక్షించే బాధ్యత అందరిపైన ఉందని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు అన్నారు.గురువారం ప్రధాన రహదారి లోని సెంటర్ డివైడర్ పై ఉన్న మొక్కల పరిరక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిర క్షించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళి తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ పురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర గజపతినగరం : గజపతినగరం పంచాయతీ శివారు ఎన్టీఆర్ పురం గ్రామంలో గురువారం అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామానికి స్మశాన వాటికను సంబంధించి గ్రావెల్ రహదారి పనులు కాలువ పనులు గజపతినగరం గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రామునాయుడు గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి చల్లని దీవెనలు అందించండి :

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల 10వ సచివాలయం 20వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొని రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు చల్లని దీవెనలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు వార్డు ఇంచార్జ్ సుంకరపల్లి వాసంతి,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పట్టణ వైసీపీ నాయకులు ప్రభుత్వ అధికారులు, సచివాలయసిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కోవిడ్-19 నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: ప్రతి ఒక్కరూ కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోవిడ్-19 నిబంధనలు పాటించాలని కలెక్టర్ ఎ. సూర్య కుమారి హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో కోవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించేలా ఆయా విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలని గురువారం జారీచేసిన ఉత్తర్వుల్లో ఆమె పేర్కొ న్నారు. నాలుగో వేవ్ పై ప్రజలను అప్రమత్తం చేయటంలో కిందిస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకుల నుంచి సహాయం పొందాలని సూచించారు. సఖి గ్రూపుల సభ్యుల సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కోవిడ్ నాలుగో దశ ప్రమాదంపై ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచిం చారు. ఆరు మీటర్ల భౌతిక దూరం పాటించాలని, గుమిగూడరాదని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, శానిటైజర్ వినియోగించాలని సూచించారు. వైద్యసిబ్బంది తగిన చర్యలు తీసు కోవాలని ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యం నింపాలని పేర్కొన్నారు.

ఆడారి తులసీరావుకి ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : రైతుకు వెన్ను దన్నుగా పాడి పరిశ్రమ ఉంటేనే రైతులకు భరోసా ఉంటుందని విశాఖ డెయిరీని ఏర్పాటు చేసిన ఆడారి తులసిరావు అకాల మృతి ఉత్తరాంధ్ర రైతు లోకానికి తీరని లోటని విజయనగరం శ్రీ గౌరీ(గవర) సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కనిశెట్టి సుధాకర్, కోశాధికారి మొల్లేటి చిన్నారావు నాయుడు అన్నారు. గురువారం విజయనగరంలోని సంఘ కార్యాలయంలో తులసిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, తులసిరావు తొలిసారిగా1986 ఆగస్టు 29న విశాఖ డైరీ చైర్మన్ గా ఎన్నికయ్యారని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయనే చైర్మన్ గా ఎన్నికవుతూ వస్తున్నారన్నారు. భారత దేశ డైరీ రంగంలో 37 ఏళ్ల పాటు ఒక డెయిరీకి చైర్మన్ గా వ్యవహరించిన తొలి చైర్మన్ తులసిరావేనని శ్లాఘించారు. ఆయన రైతుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు చేపట్టారని మిల్క్ ప్రొడ్యూసర్ ఎంప్లాయిస్ ఎడ్యుకేషన్, హెల్త్ & మెడికల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి మల్టీ స్పెషలాటి ఆస్పత్రి నిర్మిం చిన గొప్ప మానవతావాది ఆడారి తులసిరావు అని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో పాఠశాలలను, జూనియర్ కాలేజీలను, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఆడారి తులసీ రావు ఆత్మకు శాంతి కలగాలని గవర సంఘ సభ్యులంతా అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు.

జగన్ రెడ్డీ.. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా ..?

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జగన్ రెడ్డీ..ఇది ప్రజా స్వామ్య మా లేక నియంతృత్వమా అని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విమర్శించారు. శృంగవరపుకోట పట్టణంలోని నియోజకవర్గ స్థాయి టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.1కి వ్యతిరేకంగా దేవి కూడలి వద్ద ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి, అంబేద్కర్ విగ్రహానికి జీవో నెం.1 పత్రాలను గురువారం సమర్పించారు. అదేవిధంగా దేవి కూడలి నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నల్ల బ్యాడ్జీలతో జీవో నెం.1 ను వెంటనే రద్దు చేయాలని నినాదాలు చేస్తూ, శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కూడా పూలమాలవేసి, గాంధీ విగ్రహానికి జీవో నెం.1 పత్రాలను ఇవ్వడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.1 కి వ్యతిరేకముగా నల్ల రిబ్బన్లను నోటికి కట్టుకొని నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. కార్యక్ర మంలో శృంగవరపుకోట నియోజక వర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ కమిటీ నాయకులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కార్యనిర్వహక కార్యదర్శి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఐటీడీపీ నియోజకవర్గ కార్యదర్శి, టి.ఎన్.ఎస్ఎఫ్, తెలుగు యువత, తెలుగు మహిళా, తెలుగు రైతు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీవో 1పై టిడిపి నిరసన

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీవో 1 ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛకు అడ్డుకోవడమేనని టిడిపి నాయకులు విమర్శించారు. విజయనగరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో 1 కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలను టార్గెట్ చేసే లక్ష్యంతో ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లుగా కన్పిస్తోందని విమర్శించారు. ఇదే వైఖరిని కొనసాగిస్తే వైసిపి తీరును ఖండిస్తూ ఉద్యమిస్తామన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, టిడిపినేత బొద్దల నరసింగరావు, పట్టణ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, పట్టణ కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షుడు గంటా రవి పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కేలా జీవో : మీసాల గీత

విజయనగరంటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 1 ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛ హరించేదిగా, ప్రతిపక్షాల గొంతు నొక్కేదిగా ఉందని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత విమర్శించారు. హక్కులనేవి అందరికి సమానంగా ఉండాలని, అధికార పార్టీకి ఒకలా.. ప్రతిపక్షానికి మరోలా ఉండటం సరికాదన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు సభలకు జనాలు వెల్లువెత్తుతుండటంతో కన్ను కుట్టిన వైకాపా ప్రభుత్వం రాత్రిపూట ఉత్తర్వులు ఇచ్చిందని దుయ్యబట్టారు. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన హక్కుకు భంగం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని మీసాల గీత ఆరోపించారు.

టిడిపి నేతల నిరసన

గజపతినగరం : రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను కాపాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మిత్తి రెడ్డి వెంకటరమణ లంక చిన్నమనాయుడు లంక సత్యనారాయణలు కోరారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కుప్పం పర్యటనను అడ్డుకోవడాన్ని జాతీయ రహదారి పక్కన గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల స్వేచ్ఛను గొంతు నొక్కి జీవో నెంబర్ ఒకటి నీ 1861 నాటి బ్రిటిష్ కాలం చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్తిరెడ్డి రమేష్ నాయుడు సత్యనారాయణ నాగరాజు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల ప్రేమికుడు తులసిరావు : భీశెట్టి

విశాలాంధ్ర-జామి: దేశంలో క్షీర విప్లవకారుడు కురియన్ లా విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసిరావు ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ ల రైతులకు కురియన్ స్థాయిలో అండగా నిలిచారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం జామిలో విలేకరులతో మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి రైతునాయకుడిగా విశాఖ పాల డైరీ చైర్మన్ గా ఉత్తరాంధ్ర ప్రజలకు తులసిరావు గొప్ప సేవలు అందించారని,ఎప్పటికప్పుడు పాల రైతుల కోసం సరికొత్త పథకాలు అమలు చేస్తూనే రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత తులసిరావు కి దక్కుతుందని భీశెట్టి అన్నారు, తులసిరావు మృతి రైతులకు తీరని లోటని అన్నారు తులసిరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జార్కండ్ ప్రభుత్వ జీవో ను వెనక్కుతీసుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జైనుల అత్యంత పవిత్ర ప్రార్థనా స్థలమైన సమ్మేద్ షికార్జీని పర్యాటక కేంద్రంగా పరిగణిస్తూ ఝార్కండ్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణం ఉపశం హరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలో జైనులు కదం తొక్కారు. జాతీయస్థాయిలో జరుగుతున్న ఆందోళనలో భాగంగా జైన్ సంఘ్ ఆధ్వర్యంలో జైన మతానికి చెందిన సంఘ్ ప్రతినిధులు, మహిళలతో సహా వందలాదిమంది పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ ఆందోళనను ఉద్దేశించి జైన్ సంఘ్ ప్రతినిధులు ప్రవీణ్ అంచాలియ, జ్యోతి బచావత్ మాట్లాడుతూ పవిత్రమైన ప్రార్థన స్థలానికి పర్యాటక కేంద్రానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. జైనులు అతి పవిత్రంగా భావించే సమ్మెద్ షికార్జీ నీ పర్యాటక కేంద్రంగా మార్చి తద్వారా ఉత్తమ ప్రార్థన స్థలం ప్రాముఖ్యతను, పవిత్రతను దిగజార్చే చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణం ఈ జీవోను ఉపసంహరించుకొని తమ పవిత్ర స్థలాన్ని అత్యంత పవిత్రంగా ఉంచేలా జార్కండ్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎన్సిఎస్ వద్ద ప్రారంభమైన జైన్ సంఘ్ ర్యాలీ వెంకటలక్ష్మి జంక్షన్ గూడ్స్ షెడ్, బాలాజీ టెక్స్టైల్ మార్కెట్ కూడలి మీదుగా కలెక్టరేట్ చేరు కుంది. తమ ప్రార్థన స్థలం పవిత్రతలను పరిరక్షించాలని నినాదాలు చేస్తూ ఈ ర్యాలీలో జెయిన్ సంఘ్ మహిళలు. జైన్ సంఘ్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-పాలకొండ: ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, ఎమ్మెల్సీ విశ్వసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు పేర్కొన్నారు. గురువారం పాలకొండ మండల ప్రజా ప్రరిషత్ కార్యాలయ ఆవరణంలో మండల పరిధి, పాలకొండ పట్టణ పరిధి వైఎస్ఆర్ సామాజిక కొత్త పింఛన్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న వైఎస్ఆర్ పింఛన్ కానుక ప్రతీ లబ్ధిదారుడుకి 1వ తేదీ ఉదయం 5గంటలకే ఇచ్చే కార్యక్రమం సచివాలయాల ద్వారా చేపట్టడం జరిగిందని, ఇది దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా సంక్షేమం అమలుచేసే పరిస్థితి లేదన్నారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే కళావతిని మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించి తద్వారా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎం చేసే బాధ్యత మనందరిపై ఉందని, అందుకు మీ అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి. భాను, నగర పంచాయతీ పంచాయతీ చైర్‌పర్సన్ వై. రాధాకుమారి, వైస్ చైర్మన్‌లు. ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, సచివాలయ సిబ్బంది, పింఛన్‌దారులు తదితరులు ఉన్నారు.

జమ్మయ్యపేటలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో కవులవాడ పంచాయతీ పరిధిలోని జమ్మయ్యపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీసి, ఏయే పథకాలతో ఎంత లబ్ధి పొందారో వివరిస్తూ సీఎం వైఎస్ జగన్ స్వతహాగా రాసిన లేఖను, నవరత్నాల బుక్‌లెట్‌ను అందించారు. ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ సహాయాన్ని తెలియ చేస్తూ, ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండాపు ఎల్లయ్యమ్మ, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ,వైస్ ఎంపిపి దంతులూరి సూర్యనారాయణ రాజు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పడాల శ్రీనివాసరావు,కొండపు కొత్తయ్యరెడ్డి,సుందర హరీష్, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆ టీచర్ మా కొద్దు.. : తేల్చి చెప్పిన విద్యార్థులు

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయురాలు మాకొద్దని విద్యార్థులు తెలిపారు. తరగతి గదిలో పిల్లలకు పాఠ్యాంశాలు బోధించకుండా విద్యార్థిని విద్యార్థులతో అసభ్య పదజాలంతో దూషిస్తుందని అన్నారు. నెలరోజుల క్రితం ఒక విద్యార్థికి తరగతి గదిలో బట్టలు ఊడదీసి బండబూతులు తిట్టిందని అన్నారు. బుధవారం తారాపురం గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని తన ఇంటి వద్ద ఏడుస్తూ ఉండడంతో తల్లిదండ్రులు ఆ విద్యార్థిని ఏం జరిగిందని ప్రశ్నించారు. ఇకనుంచి నేను రామభద్రపురం హైస్కూల్ కి వెళ్ళనని చెప్పింది. ఏం జరిగిందని ప్రశ్నించగా సోషల్ చెప్పే జయలక్ష్మి మేడం తరగతి గదిలో ప్రతిరోజు బూతులు మాట్లాడుతూ తనను మానసికంగా వేధిస్తుందని తల్లిదండ్రులకు మొరపెట్టుకుంది. ఆ విషయంతో కోపద్రకులైన తండ్రి శ్రీనివాసరావు హెచ్ఎంకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై హెడ్మాస్టర్ స్పందించి ఇకపై పాఠశాలలో అలాంటి సంఘటనలు జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థిని యొక్క తండ్రి శాంతించారు. ఈ విషయంపై విశాలాంధ్ర విలేఖరి హెచ్ఎంను వరణ కోరగా ఉపాధ్యాయురాలిని పిలిపించి మందలిస్తానని తెలిపారు. అలాంటి సంఘటనలు పాఠశాలలో మరల పునరావృతం కాకుండా చూడాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

నేడు ఏకసభ్య కమిషన్ ఎదుట గిరిజన సంఘాల వినతులు

విశాలంధ్ర-భామిని: రాష్ట్ర ప్రభుత్వం బెంతు ఒరియా, బోయా కులాలను ఎస్.టి జాబితాలో చేర్చేందుకు నియమించిన వన్ మ్యాన్, శామ్యూల్ ఏకసభ్యకమిషన్ అయా కులాల స్థితి గతులు తెలుసుకొనేందుకు జిల్లాలో కంచిలి, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఏక సభ్య కమిషన్ కు గిరిజన సంఘాల వినతులు స్వీకరిం చాలని పలు గిరిజన సంఘాలు కోరుతున్నాయి. ఈ మేర కు గిరిజన సంఘాల విన్నపాలు కమిషన్ ఎదుట సంఘాలు నేరుగా కలిసేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ లాఠ కేశేకర్ కు గురువారం ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి ఫోన్‌చేసి కోరారు.స్పందించిన కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం అవరణలో 5 గంటలకు సంఘ నేతలు కలిసి వినతులు నేరుగా కలసి విన్నవించెందుకు అవకాశం కల్పించినట్టు గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బిడ్డిక తేజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పింఛనుదారులకు ముందస్తు సంక్రాంతి పండుగ

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పింఛనుదారుల కళ్ళల్లో చూస్తుంటే ముందే సంక్రాంతి పండుగ వచ్చినట్లు ఉందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు ప్రతీ లబ్ధిదారునీ ఆత్మ గౌరవం పెంచేలా, అర్హులు అందరికీ టంచనుగా 1వ తేదీనే పింఛను అందజేస్తూ అవ్వాతాతలకు అండగా నిలుస్తున్న ఏకైక వైసీపీ ప్రభుత్వం అని గురువారం పెద్దబొండపల్లి లో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొన్నారు మండలం పరిధిలో నూతనంగా మంజూరైన 456 పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పెద్దబొండపల్లి గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు అదేవిధంగా పెద్దబొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రజాసంకల్ప యాత్రలో ఏదైతే మాటి ఇచ్చారో ఇచ్చిన మాట ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడమే కాక ప్రతి ఏడాది పింఛను పెంచుకుంటూ పోతూ రూ.3వేలు అందచేస్తామని చెప్పిన మాట ప్రకారం ఈనెల జనవరి 1వ తేదీ నుంచి 2,500 నుంచి 2,750 రూపాయలుకు పెంచ దమే కాక కొత్తగా అర్హత సాధించిన వారికి కూడా ఈనెల నుంచి పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. పార్వతీపురం మండలం పరిధిలో 456 పింఛన్లు మంజూరు కాగా వాటిని పెద్దబొండపల్లి గ్రామంలో లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీఎ జగన్నాథరావు, తదితర్లు పాల్గన్నారు.

ఆర్టీసీ లో 22 మందికి కారుణ్య నియామకాలు

సచివాలయాలలో నియమించిన కలెక్టర్ సూర్య కుమారి

విశాలాంధ్ర- విజయనగరం: ఆర్.టి.సి లో ఉద్యోగం చేస్తూ మరణించిన. వారి వారసులకు 22 మందికి సచివాలయాలకు కేటాయిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వులను కలెక్టర్ ఎ. సూర్య కుమారి జారీ చేశారు. 22 మంది లో 10 మందిని వెల్ఫేర్ అసిస్టెంట్లు గాను, మిగిలిన వారిని పంచాయతి కార్యదర్శులుగా, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గా నియమించారు. ఈ ఉత్తర్వులను డి.ఆర్.ఓ గణపతి రావు గురువారం తన ఛాంబర్ లో అభ్యర్థులకు అందజేశారు.

బాలాజీ జంక్షన్ వద్ద టీడీపీ నిరసన

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కుప్పంలో చేస్తున్న పర్యటనను పోలీసులు అడ్డుకోవడానికి నిరసనగా జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం బాలాజీ జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం జీవో నెంబర్ వన్ దగ్ధం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఐవీపీ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాత్రి రాత్రులు జీవోలు తీసుకువచ్చిన ఘనత వీళ్ళకే దక్కిందన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజా ఆదరణ చూసిన ప్రభుత్వం ఇటువంటి జీవోలను తీసుకువస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ర్యాలీలు, సభలు నిర్వహించిన వారిని మాత్రం ఎవరూ అడ్డుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధానం బ్రిటీష్ వారిని తలపిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల వరప్రసాద్, బొద్దుల నర్సింగరావు ,కంది మురళి నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో గడప గడపకు మనప్రభుత్వం

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని గుచ్చిమి సచివాలయ పరిధిలోని గుచ్చిమి గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడవ గడపకు మనప్రభుత్వ" కార్యక్రమంను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జోగారావుకు సర్పంచ్ మర్రాపు శ్రీదేవి ధనంజయ, ఎంపీటీసీ జగదీశ్వరరావు, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, మన్మధరావు, చిన్నంనాయుడు, అప్పలనాయుడు, శంకరరావు తదితర నాయకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు.గ్రామంలో ఎమ్మెల్యే జోగారావు గడప గడపకు వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, దీవించి మరలా ముఖ్యమంత్రి చేయాలని, తనకు కూడా ఆశీస్సులను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీ బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు పోలఈశ్వరనారాయణ, ఆర్వీపార్థసారథి, అంబటి కృష్ణంనాయుడు, సర్పంచుల మహేష్, అన్నంనాయుడు, బొన్నాడ తిరుపతిరావు,లక్ష్మణరావు, రామారావు,తిరుపతిరావు, నారాయణరావు,ఉమా, శ్రీనివాసరావు, భాస్కరరావు, సింహాచలం, తదితర సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు, సూరమ్మపేట సచివాలయఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆర్థికాభివృద్ధే వైసీపీ లక్ష్యం...

ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్రంలో ప్రతి సామాన్య కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలన్నదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ అన్నారు. గురువారం మండలం లోని పి.లేవిడి పంచాయతీ లో గడపగడపకీ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల. బాపూజీనాయుడు, జడ్పీటీసీ జి.సుజాత, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ,మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, మండల కన్వీనర్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క పూటే విధులకు పరిమితమవుతున్న వైద్యులు

వైద్యుల తీరుమారాలని ప్రజల విజ్ఞప్తి

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సరైన వైద్య సేవలు అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విధులకు సకాలంలో హాజరు కావలసిన వైద్యులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి నిదర్శనం కొమరాడ మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు స్పష్టంగా కనిపిస్తుంది. కొమరాడ మండలంలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికీ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో పనిచేసిన వైద్యులు బదిలీపై వెళ్లడంతో ఇద్దరు వైద్యులను ప్రభుత్వం కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమించారు. ఇద్దరు వైద్యులు ఒక మహిళ ఒక పురుష వైద్యులను నియమించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండాల్సి ఉన్నప్పటికీ కొన్ని గంటలకు మాత్రమే వైద్యులు పరిమితం అవుతున్నారనీ ఆరోపణలో వినిపిస్తున్నాయి. ఇద్దరు వైద్యులు కూడా కేవలం ఒకరు మాత్రమే విధులకు వస్తున్నారని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మిగిలిన వారు సమావేశాలు శిక్షణ తరగతులు అంటూ విధులకు దొమ్మా కొడుతున్నట్లు మండల ప్రజల నుంచి ఆరోపణలు గుంపుమంటున్నాయి. కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళ వైద్యులు ప్రతిరోజు ఒంటిగంటకే ఇంటికి వెళ్లిపోయి మధ్యాహ్నం నుంచి విధులకు హాజరు కావడం లేదు. ఇంకొక వైద్యులు ఉన్నప్పటికీ బయట వైద్య శిబిరాలకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లడంతో కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో పూట వైద్య సేవలు శూన్యం అనే చెప్పవచ్చు. కొన్ని సమయాల్లో పూర్తిగా ఆసుపత్రిలో వైద్య అధికారులు వైద్య సేవలు అందించే పరిస్థితి లేకపోయింది. ఆసుపత్రికి వచ్చే రోగులు , దిగువ సిబ్బంది చూపించుకుని అవసరమైన మందులు తీసుకు వెళ్తూ ఉంటారు. మండల కేంద్రంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరిగినా ప్రజలు ప్రభుత్వాసుపత్రికి తరలి వెళ్తుంటారు. ఆ సమయంలో ప్రజల ఆరోగ్య స్థితిగతులను చూసేవారు లేరు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాల్సి ఉంది. కానీ సమావేశాలు శిక్షణ తరగతులు ఇలా పేర్లు చెప్పి వైద్యులు విధులకు గైహాజరవుతున్నారని మండల కేంద్ర ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి ఆసుపత్రిలో వైద్యులు విధులకు సకాలంలో హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సీతంపేట 108లో ప్రసవం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పుతికవలస పంచాయతీ ఈత మానుగూడకు చెందిన ఆరిక పద్మావతి-27 అనే మహిళ పురిటినొప్పులతో బాధ పడుతుండగా కుటుంబ సభ్యులు 108కి సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న సీతంపేట 108 సిబ్బంది ఈ ఎన్ టి రాములు, మరియు పైలెట్ హుటాహుటిగా బయలుదేరి ఈతమానుగుడ చేరుకున్నారు. బాధితురాలిని 108 వాహనంలోకి లో సీతంపేట ఏరియా హాస్పిటల్ కి తీసుకొని వస్తుండగా మార్గ మధ్యం లో నొప్పులు అధికం అవ్వడంతొ అంబులెన్స్ ను ప్రక్కకు ఈఎంటి రాములు చాకచక్యంగా డెలివరీ చేశారు. పండంటి మగ బిడ్డకు తల్లి ,బిడ్డ ఇద్దరు క్షేమంగా వున్నారు. తదుపరి వైద్యంకై దగ్గరలో వున్నా మర్రిపాడు పీహెచ్‌సీ సెంటర్ లో అడ్మిషన్ చేసారు, కుటుంబ సభ్యులు 108 సిబ్బంది చేసిన సేవలకు కృతజ్ఞతలు చెప్పారు.